APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 14-11-2024 | సంపుటి : 15 | సంచిక : 130 | పేజీలు : 12 | వెల : 5/-



రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం 3లో



కొనుగోలు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి 6లో









## మధ్యాహ్న భోజనంలో పురుగులు!

- **రోజూ పురుగుల అన్నమే తింటున్న విద్యార్థులు**
- **కామేపల్లి హైస్కూల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ**
- **కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని డిపిఓ వెల్లడి**

**ఖమ్మం బ్యూరో /కామేపల్లి - నీలగిరివార్త :**

ఆ పాఠశాల విద్యార్థులు పురుగుల అన్నాన్నే తింటున్నారు. ఇది నిత్యం జరుగుతుందని జిల్లా అధికారుల పరిశీలనలో తేలింది. అదే అన్నాన్ని జిల్లా పంచాయతీ అధికారి, డిఎల్పిఓ, ఇతర మండల అధికారులు తిన్నారు. వారికి కూడా పురుగులు అన్నాన్ని పెట్టారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన మండలంలోని కామేపల్లి హైస్కూల్లో బుధవారం చోటా చేసుకుంది. మండలంలో టేకుల తండా గ్రామంలో ఈనెల 15 తేదీన పిసా గ్రామసభ నిర్వహించనున్నారు. దానికి కలెక్టర్ హాజరు కానుండటం తో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత డి ఎల్ పి ఓ రాంబాబు,అధికారులు ఆ గ్రామాన్ని పరిశీలించారు. అనంతరం పలు గ్రామాలలో పర్యటించారు. మధ్యాహ్నం సమయంలో కామేపల్లి హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే సమ-యంలో ఆ పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం

మిగతా 2వ పేజీలో...

## అరెస్ట్ అయ్యేదెవరు?

- **కేటీఆర్‌ను పిలవాలంటే గవర్నర్ పర్మిషన్ తప్పనిసరి**
- **బీఆర్ఎస్ కీలక నేతల అరెస్ట్‌కు బీజేపీ అనుమతి కంపల్సరీ**
- **గవర్నర్ ఊ.. అంటే కేటీఆర్‌పై చర్యలు తప్పవని రేవంత్ స్పష్టం**
- **తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు కొన్ని రోజులుగా హాట్‌హాట్**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు అన్నట్లుగా రాజకీయాలు కొనసాగుతున్నాయి. అటు ఏ సమయంలో ఏ నేత అరెస్టు అవుతారా? అన్న టెన్షన్ కూడా అలానే కనిపిస్తోంది. ఇప్పటికే ఈ -కార్ రేసింగులో ఆధారాలు లభ్యం కావడం కేటీఆర్ ఈ కేసులో కీలకంగా ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియకుండా ఉంది. ఇప్పటికే కేటీఆర్ విచారణ నిమిత్తం గవర్నర్‌ను కలిసిన ప్రభుత్వం గవర్నర్ నుంచి పర్మిషన్ రాగానే ఈ కేసులో మరింత ముందుకు దూసుకెళ్లనుంది. ఇదిలా ఉంటే ఇటీవలే మంత్రి పొంగులేటి రాష్ట్రం లో బాంబులు పేలబోతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటి నుంచి రాష్ట్రంలో ఏం జరుగబోతోందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత రెండు రోజులుగా తెలంగాణ రాజకీయాలతో ఢిల్లీలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఫార్ములా ఈ -కారు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్ ఇటీవల ఒక్కసారిగా ఢిల్లీలో ప్రత్యక్షం అయ్యారు. రేవంత్, పొంగులేటిని జైలుకు పంపిస్తానంటూ ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. ఓ టెండర్ల అంశంపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశారు. అయితే ప్రతిపక్ష నేతగా కేటీఆర్ ఫిర్యాదు చేసినంత మాత్రాన కేంద్రం వీరిద్దరిపై యాక్షన్‌కు దిగుతుందా అంటే అది అనుమానాలు కలిగించే అంశమే! అని చెప్పాలి. కేవలం ఒక పథకాన్ని తీసుకొని అందులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తే కేటీఆర్ మాటలను కేంద్రం కూడా ఏ మేరకు నమ్ముతుందా అన్నది తెలియకుండా ఉంది. కేటీఆర్ ఫిర్యాదు





చేసినంత మాత్రాన వారిద్దరిని జైలుకు పంపించరు అనే విషయం కేటీఆర్‌కు తెలియదా? ఇదిలా ఉంటే కేటీఆర్ ఢిల్లీ పర్యటన వెనుక కాంగ్రెస్ నేతల ఆరోపణలు మరో విధంగా ఉన్నారు. ఇప్పటికే ఈ-కార్ రేసు కేసు చివరి దశకు చేరుకుందని, కేటీఆర్‌ను ఎప్పుడైనా విచారణకు పిలిచి అరెస్ట్ చేసే అవకాశం ఉందని వారు అంటున్నారు. అందుకే దాని నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని ఆరోపించారు.మరొ వైపు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ కీలక నేతలను అరెస్ట్ చేయాలంటే బీజేపీ పర్మిషన్ తప్పనిసరి అనే టాక్ నడుస్తున్నది. కేటీఆర్ ప్రభుత్వంతో సంబంధం లేకుండా తప్పులు చేసి ఉంటే అవినీతికి పాల్పడి ఉంటే కేసులు పెట్టి అరెస్టు చేయడానికి గవర్నర్ పర్మిషన్ అక్కర్లేదు. కానీ ప్రభుత్వం జరిగిన అవినీతిపైనా చర్యలు తీసుకునేందుకు, విచారించేందుకు కేటీఆర్‌ను పిలవాలంటే గవర్నర్ పర్మిషన్ తప్పనిసరి.అందుకే గవర్నర్ పర్మిషన్ కోసం కాంగ్రెస్ ఎదురుచూస్తూనే ఉంది. ఫార్ములా ఈ -కారు రేసు వ్యవహారంలో రూ.55 కోట్లు ఆర్థిక శాఖ అనుమతులు లేకుండానే విదేశీ కంపెనీలకు మళ్లించారు. వాటికి సంబంధించి ఎలాంటి లెక్కాపత్రం లేకుండాపోయింది.కేవలం నోటి మాటగా కేటీఆర్ మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి చెబితే వాటిని రిలీజ్ చేశారు. అందుకే ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు కాంగ్రెస్ అగ్రెసివ్‌గా ముందుకు సాగుతోంది. గవర్నర్ అనుమతిస్తే అరెస్ట్ కూడా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఇంకా గవర్నర్ నుంచి అనుమతి రాలేదు. నిన్న జాతీయ మీడియాతో మాట్లాడిన సందర్భం లోనూ రేవంత్ ఈ వ్యాఖ్యలనే చేశారు. గవర్నర్‌ను పర్మిషన్ కోసం 15 రోజులు అవుతున్నదని, ఇంతవరకు అనుమతి ఇవ్వలేదని రేవంత్ చెప్పారు. పర్మిషన్ రాగానే కేటీఆర్‌పై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అటు కేటీఆర్ మాత్రం రేవంత్, పొంగులేటిలను అరెస్ట్ చేయిస్తాను అంటూ తిరుగుతున్నారు. వీరి వివాదాల ప్రకారం వచ్చే వారంలో ఖచ్చితంగా సెన్సేషనల్ జరగబోతున్నదనే అర్థం అవుతోంది. మరోవైపు ముందుగా ఎవరు అరెస్ట్ అవుతారు? ఎవరు జైలుకు వెళ్తారు? ఎవరు విచారణకు హాజ-రు కావాల్సి వస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది.



## ఎన్నికల హామీలకు బడ్జెట్లో కోతలు

- **దాదాగాంధీ**
- **బడ్జెట్ అంకెల సముదాయం మాత్రమే : మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు**
- **లోపాలతో బడ్జెట్ తీసుకురావడం బాబు సర్కారుకే చెల్లింది : కాంగ్రెస్ పార్టీ**

**బ్యూరో ఇంచార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్)- నీలగిరివార్త :**

దొంగ హామీలతో,వక్రమార్గంలో అయిదు నెలలక్రితం అధికారాన్ని చేజిక్కించుకున్న నాటినుంచీ అనామతు పద్దులతో తప్పించుకు తిరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఎన్డీయే కూటమి సర్కారు 'తప్పనిసరి తద్దినం'లా సోమవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్ని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు " దాదాగాంధీ " పేర్కొన్నారు. బుధవారం నాడు అనంతపురం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మైనార్టీల

మిగతా 2వ పేజీలో...

## తడబడుతున్న సర్వే!

**పొలిటికల్‌బ్యూరో - నీలగిరివార్త :**

తెలంగాణ లో చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తడబడుతుందెందుకు... సర్వే చేయటం మంచి పరిణామమె అయినా పూర్తి స్థాయిలో సక్సెస్ చేయటంలో ఎందుకో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సరైన-వేనా ....సర్వే ఏ అడ్డంకులు లేకుండా గట్టెక్కగలదా అన్న సంశయాలకు జరుగుతున్న పరిణామాలు బలం చేకుర్చుతున్నాయి. ఈ సర్వే ద్వారా ప్రధానంగా కుల గణనలో ఖచ్చితత్వం నిగ్గు తేల్చాలని...కాదు కాదు నిగ్గు తేల్చటం కోసమె ఈ సర్వే ప్రధానాంశం అని ప్రభుత్వం చెప్పకనే చెబుతుంది. అయితే ఒక్క కుల గణన ఒక్కటే ఈ సర్వే ద్వారా తేటతెల్లం కావటం లేదు. దాంతో పాటే తెలంగాణ ప్రజల పూర్తి బయోడేటా ఆవిష్కృతం కానుంది. తెలంగాణ లోని ప్రజల ఆస్తులెంత,..అప్పులెంత...పేదలెంద రు..ధనికులెందరు....అద్దె ఇంట్లో వుంటున్నదెందరు...స్వంత ఇళ్ళు వున్నదెందరికి... ప్రభుత్వం పథకాలకు అర్హులెవరు... అనర్హులెవరు... ప్రస్తుతం లబ్ధి పొందుతుంది ఎందరు... ఉద్యోగస్తులెందరు...విద్యార్థులెందరు. .వ్యాపారాలు చేస్తున్నవారెందరు...పిల్లలెందరు... మహిళలు పురుషులు లెక్కతో పాటు కులం చేస్తున్న వృత్తి ఇలా తెలంగాణ పూర్తి పిక్చర్ ఈ సర్వే ద్వారా బహిర్గతం కానుంది. తద్వారా తెలంగాణ లో ప్రజలకు ఏం కావాలో మనం ఏం చేయాలి అన్న ప్రశ్నకు ప్రభుత్వానికి ఈ సర్వే ఓ దిక్సూచి లా మారనుంది. ఈ సైంటిఫిక్ డాటాతో తెలంగాణ లో ప్రజల స్థితిగతులేంటి ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలేంటి అన్న ప్రశ్నలకు జవాబులు దొరికే అవకాశం ఏర్పడుతుంది. ఇంత వరకు బాగానే వుంది కాని సర్వే విషయంలో ప్రభుత్వం ప్రజలను కన్విన్స్ చేయటంలో ఫెయిల్యూర్ అవుతుందనే ప్రచారం జరుగుతోంది. నిజమె అసలు సర్వే చేయటం వలన ప్రజలకు ఒనగూరే ప్రయోజనాలు తెలంగాణ సమాజానికి చేరవేయటంలో ప్రభుత్వం ఒక అడుగు వెనకబడి వుందనే చెప్పాలి. అందుకే సర్వే లో బాగంగా ఎన్యూమరేటర్ లు వివరాలు సేకరించే దిశలో అపశృతులు చోటు చేసుకుంటున్నాయి. వివరాలు ఇవ్వటంలో ప్రజలు వెనకడుగు వే-స్తున్నారు. ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకున్నప్పుడు అందులో ప్రజాప్రయోజనాలు ఇమిడి వున్నప్పుడు



మిగతా 2వ పేజీలో...

## లగచర్ల దాడి వెనుక బీఆర్ఎస్ హస్తం

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**
- **కలక్టర్‌పై దాడి బీఆర్ఎస్ పనేనని ఆరోపణ**
- **ఈ ఘటనపై కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదు?**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ పైన, అధికారుల పైన దాడి చేసిన ఘటన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపింది. వికారాబాద్ జిల్లా కలక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి ఘటన వెనుక బీఆర్ఎస్ పార్టీ ఉందని తెలంగాణమంత్రులు ఆరోపిస్తున్న నేపథ్యం.తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వికారాబాద్ జిల్లా కలక్టర్ పై దాడి చేయించింది బీఆర్ఎస్ పార్టీ నేనని సంచలన ఆరోపణ చేశారు.

**కేసిఆర్ ఎందుకు మాట్లాడటం లేదు**



కలక్టర్ పై జరిగిన దాడిని బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఖండించలేదని ఆయన ప్రశ్నించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామని అనుకుంటున్నారో? చెప్పాలని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. పది సంవత్సరాలు సీఎం గా పనిచేసిన కేసిఆర్ ఈ ఘటన పైన ఎందుకు మాట్లాడటం లేదో? చెప్పాలని బట్టి విక్రమార్క నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన అక్కసుతో బీఆర్ఎస్ ఈ తరహా చర్యలకు దిగుతోందని ఆరోపించారు.

నీలగిరి వార్త

గురువారం
13- 11- 2024



ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ -2లో నూతనంగా ఏర్పాటు చేసిన ఖాన్ భాయ్ ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

- నీలగిరివార్త, ఖమ్మం



ఖమ్మం నగరం ప్రకాష్ నగర్ లోని మామిడి తోటలో జరిగిన ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ వారి వనసమారాధనలో పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి.

- నీలగిరివార్త, ఖమ్మం



రాజేశ్వర పురం లో కబడ్డీ పోటీలను ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి.

- నీలగిరివార్త, ఖమ్మం

# అధికారులకు పరాకాష్టగా మారిన పాత్రికేయుడు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మందమర్రి గని అధికారుల పనితీరు అయోమయంలో పడేసిన తీరుకు ప్రతీకగా నిలుస్తోంది ఏరియాలోని కేకే 5 గని అని అదే గని కార్మికుల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏరియాలో గత వారం జరిగిన సింగరేణి కంపెనీ లెవల్ ఫుట్ బాల్ పోటీల్లో కేకే5 గని నుండి పలువురు కార్మికులు మైదానంలో క్రీడలకు అవసరమైన ఏర్పాట్లును అధికారుల ఆదేశాలతో నిర్వహించారు. ఈ క్రమంలో గని పై నుండి ఏరియా స్థాయిలో గత కొన్నేళ్లుగా ద్విచక్ర వాహనంపై గాలికి తెరిగే పనులు చేస్తూ అందుకు సహకరిస్తున్న పలువురు అధికారులకు మందు, మాంసం, విందులను ఇచ్చే ఆనవాయితీకి శ్రీకారం చుట్టారు సంస్థ నిబంధనలకు విరుద్ధంగా విలేకరి వృత్తిని అడ్డుపెట్టుకున్న ఓ కార్మికుడు. కంపెనీ లెవల్ ఫుట్ బాల్ పోటీలకు సంబంధించి గని పై మాస్టర్ పడి మైదానంలో పనుల నిమిత్తం వచ్చిన కార్మికుడు పలువురు కార్మిక సంఘం నాయకులతో విందు వినోదాల యాత్ర చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే గని పై పడిన మాస్టర్ ను ఆబ్సెంట్ వేస్తూ నిజాయితీని చాటుకున్నారు వెల్ఫేర్ ఆఫీసర్. సదురు కార్మికుడి పై విజిలెన్స్ విచారణ పేరిట పలుమార్లు విచారణలు జరిగిన కేవలం కాలదోషం తీరుగా నిర్వహించడం ఏరియా వ్యాప్తంగా తేటతెల్లం. గత దశాబ్దం నారా కాలంగా మాజీ ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, అనంతరం బాల్క సుమన్, ప్రస్తుతం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో పాటుగా కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక ప్రసాద్, సంస్థ అధినేత బలరామ్ ల పేర్లను ఉపయోగించడం లేదా కేసులు పెడతాననే అధికారులను బెదిరింపులకు గురి చేయడం జరుగుతోందని తెలుస్తోంది. నిత్యం ఉచిత మాస్టర్ లకు అలవాటుపడిన కార్మికుడికి బహిరంగంగా కొమ్ముకాస్తున్న అధికారులు లేకపోలేదు. ఇటీవల గని కార్మికుడి మృతికి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన యువ కార్మికులకు ఛార్జ్ షీట్స్ ఇవ్వడం ఒక్కటైతే కంపనీ నిబంధనలకు విరుద్ధంగా పత్రిక ముసుగులో విచ్చలవిడిగా వ్యవహరించే పాత్రికేయుడు అధికారులకు పరాకాష్టగా మారీనా చర్యలు తీసుకోకపోవడంలో సదురు కార్మికుడి వెనుక అసాంఘిక శక్తులకు ప్రమేయం లేకుండా లేకపోలేదు.

**మరో కొనసాగింపు కథనంతో నీలగిరి వార్త..**

# మధ్యాహ్న భోజనంలో పురుగులు!

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారు. జిల్లా అధికారులు కూడా ఆ భోజనాన్ని రుచి చూశారు. అధికారుల భోజనంలో పురుగులు దర్శనం ఇచ్చాయి. దీంతో అధికారులు ఒకసారిగా అవాక్కయ్యారు. అధికారులు విద్యార్థులతో మాట్లాడగా వారు విస్తు పోయే నిజాలు అధికారులకు చెప్పారు. ప్రతిరోజు భోజనంలో పురుగులు వస్తూ ఉన్నాయని పురుగులను ఏరుకోని అన్నం తింటున్నామని చెప్పారు. అధికారులు ఆశ్చర్యపోయారు. అదే సమయంలో పాఠశాల హెచ్ఎం, టీచర్ల ను వంట వండే వారిని తీవ్రంగా హెచ్చరించారు. మీ ఇళ్లలో కూడా ఇలాగే వంట చేసి మీరు తిని మీ పిల్లలు పెడతారా అని జిల్లా పంచాయతీ అధికారి వారిని ప్రశ్నించారు. దీంతో వారు చేసేది ఏమీ లేక నీళ్లు నమిలారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని డిపిఓ హెచ్చరించారు. ఏది ఏమైనా మండల విద్యాశాఖ అధికారి పాఠశాలల హెచ్ఎం ల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు మండలం లో ఏదో ఒక









పాఠశాలలో నిత్యం జరుగుతునే ఉన్నాయి. ఈ సంఘటనకు బాధ్యులైన ఎంఈఓ, పాఠశాల హెచ్ఎం , వంట సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల హామీలకు బడ్జెట్లో కోతలు





మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ నేతృత్వంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా "దాదా గాంధీ" మాట్లాడుతూ మొన్నటి ఎన్నికల్లో భూమ్యా కాశాలను ఏకం చేస్తూ మోత మోగించిన సూపర్ సిక్స్ హామీల జాడ లేకుండా,అంచనా వేస్తున్న పన్ను రాబడి రూ.24,000 కోట్లు వచ్చే మార్గమేమిటో చెప్పకుండా ఆద్యంతం లొసుగులు,లోపాలతో బడ్జెట్ తీసుకురావడం బాబు సర్కారుకే చెల్లిందన్నారు.ఈ మాత్రం బడ్జెట్ కోసం అయిదు నెలలు ఎందుకు ఆగాల్సివచ్చిందో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే అంటూ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.అంతేకాకుండా చంద్రబాబు సర్కార్ పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి మహిళకూ ప్రతి నెలా రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18,000 ఇస్తామని చెప్పిన 'ఆడబిడ్డ' నిధికి రూ.32,400 కోట్లు కేటాయించాల్సి వుండగా ఇచ్చింది సున్నా.ఈ ఏడాదిలో ఇంటింటికీ మూడు సిలెండర్లు ఉచితమని ఊదరగొట్టిన పథకం కింద కోటీ 54 లక్షల కుటుంబాల కోసం రూ.4,000 కోట్లు అవసరం కాగా దానికోసం కేటాయించింది కేవలం రూ.895 కోట్లు మాత్రమే అయితే ఎలా అన్నారు..!ఈ అరకొర మొత్తంతో ఇంటికో సిలెండరైనా ఇవ్వగలుగుతారా..? లబ్ధిదారుల జాబితాకు అడ్డగోలుగా కోత పెడితే తప్ప ఇది అసాధ్యమన్నారు. ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే మరి ముఖ్యంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 చొప్పున ఏడాదిలో కోటిమందికి మొత్తం రూ.36,000 కోట్లు కావాల్సివుండగా దాని ఊసేలేదన్నారు..! జాబ్ క్యాలెండర్,డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు వగైరాల గురించిన ప్రస్తావన కూడా అసెంబ్లీ చర్చాలో రాకపోవడం పట్ల చంద్రబాబు సర్కార్కు నిరుద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధి లేదనేందుకు ఇదే నిదర్శనం అన్నారు.ఎన్నికల హామీలలో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నేటికీ ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందంటూ,ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ తరపున మైనార్టీ విభాగపు రాష్ట్ర అధ్యక్షులు " దాదా గాంధీ " డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ఆయనతో పాటుగా కాంగ్రెస్ పార్టీ ఆయా జిల్లాల నేతలు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తడబడుతున్న సర్వే!

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం దాన్ని పకడ్బందీగా అమలు చేయగలిగినపుడే సత్ఫలితాలు వుంటాయి.అలా కాకుండా పైపైనే అయ్యిందనిపిస్తే దానికి అర్థం లేకుండా పోతుంది. సర్వే విషయంలో ప్రభుత్వ నిర్ణయానికి ప్రజల నుండి కొంత ఇబ్బంది కర పరిస్థితులు ఎదురవుతున్నాయి. వాటిని అధిగమించే దిశలో చర్యలు అవసరం. సర్వే విషయంలో ప్రజలు ఖచ్చితంగా వివరాలు నమోదు చేయించుకోవాలని... అందువలన వారికి కలిగే ప్రయోజనాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయించి వుండాల్సింది . ఆ దిశలో ప్రభుత్వ లోపం కనిపిస్తుంది. ప్రజలను సర్వే కు అనుకూలంగా మోటివేట్ అయ్యేలా చూడాల్సింది. పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టి సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలు అర్థం చేసుకుని స్వచ్ఛందంగా సర్వే కు సహకరించే దిశలో ప్రచారం చేపట్టాల్సి వుంది. అవసరమైతే ప్రభుత్వం సైంటిఫిక్ డాటా కోసం చేస్తున్న సర్వే కు వివరాలు ఇవ్వటంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వం నిర్ణయాన్ని ఖచ్చితంగా పాటించాలని గట్టిగా చెప్పాల్సిన అవసరం వుంది. ఎందుకనో కాని ప్రభుత్వం లో వున్న ఆమాత్యులు సర్వేలో ప్రజలు స్వచ్ఛంధంగా వివరాలు అందిస్తే ఒకే లేదంటే ఎలాంటి బలవంతం లేదు అని చెప్పటంతో ప్రజలు లైట్ తీసుకుంటున్నారు. దీంతో సర్వే గతితప్పే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం సర్వేలో ప్రజలు వివరాలు అందించకపోతే జరిగే నష్టాలను వివరించి ప్రజలు స్వచ్ఛంధంగా సర్వేలో వివరాలు



అందించేలా పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం వుంది.

**సర్వేలో ఎన్యుమరేటర్‌ల సమస్య..**

సర్వే జరుగుతున్న తీరు కొన్ని ప్రాంతాలలో ఇబ్బందికరంగా మారుతుంది. సర్వే విషయంలో అధికారుల ముందు చూపు కొరవడటంతో క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తుతున్నాయి. రోజు పది ఇళ్ళ చొప్పున ఒక్కో ఎన్యుమరేటర్ సర్వే చేసే విధంగా అధికారులు ప్లానింగ్ చేసుకుని ఈ నెల 20 లోపు సర్వే పూర్తి చేసేలా టార్గెట్ నిర్ణయించుకున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో వున్న పరిస్థితులు చూస్తుంటే సర్వే పూర్తి కావటానికి రెండు నెలలకు పైనే సమయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. పై స్థాయిలో అధికారులు తీసుకున్న నిర్ణయాలకు క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పరిణామాల కు పొంతన లేకుండా వుంది. ఎన్యూమరేటర్ లు సర్వేలో కీలకం. కానీ ఎన్యూమరేటర్ లను నియమించుకోవటంలో ఫెయిల్యూర్ కారణంగా సర్వే కుంటి నడకన సాగుతుంది. జిహెచ్ఎంసి లో సర్వే అట్టర్ ఫ్లాప్ గా మారుతుంది. సర్వే విషయంలో ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో వున్న సమస్యలు గుర్తించక యుద్ధప్రాతిపదికన నిర్ణయాలు తీసుకుంటుండటం తో సర్వే పూర్తి గతి తప్పుతుంది. సర్వేకు ముందు అధికారులు హడావుడి చేయటం... అర్హులైన ఎన్యూమరేటర్ లను నియమించుకునే అవకాశం లేక పోవటంతో తూతూ మంత్రంగా ఎన్యూమరేటర్ లను నియమించుకున్న కారణంగా సర్వేలో బాగంగా క్షేత్ర స్థాయికి వెళ్ళినప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయి. చాల ప్రాంతాలలో నియమించుకున్న ఎన్యూమరేటర్ లు రావటం లేదు. కొన్ని ప్రాంతాలలో ఇంకా స్టిక్కరింగ్ కూడా చేయని పరిస్థితి. ఇదేది గమనించకుండా ఉన్నత స్థాయిలోని అధికారులు సర్వే అనుకున్న ప్రకారం జరగాలంటూ కింది స్థాయి అధికారులపై వత్తిడి తెస్తుండటంతో చేసేదిలేక ఏ మాత్రం అవగాహన లేని వారిని అప్పటికప్పుడు పట్టుకొచ్చి ఎన్యూమరేటర్ లు గా సర్వేకు పంపుతుండటం...క్షేత్ర సాయి లో ను ప్రజలు సహకరించక పోవటంతో రాష్ట్ర రాజధానిలో నే సర్వే వివరాలు సక్రమంగా వుండే అవకాశాలు కనిపించటం లేవు. తెలంగాణలో నాలుగవ వంతు జనాభా హైదరాబాద్ లోనే వుంటుంది. అంటే 25 శాతం సర్వే ఇక్కడే జరుగుతుంది. ఇక్కడే ఖచ్చితత్వం గా సర్వే జరగాలి. ఈ విషయంలో అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో జరుగుతున్న లోటు పాట్లని గుర్తెరిగి అదరాబదరాగా కాకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLICATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 14 -11-2024

03



## వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది





పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 13.

పెద్ద దోర్నాల మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంఅయినముక్కుల,తిమ్మాపురం గ్రామాలలోబుధవారం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ది. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ అయిన ముక్కుల,తిమ్మాపురం గ్రామాలలో రైతులు సాగుచేసిన శనగ, మిరప. పంటలను క్షేత్ర సందర్శించడం జరిగిందన్నారు. శనగ పంటలో ఎం డు తేగు లును నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు,లేక కార బెండ జెమ్ 1 గ్రామ్ నీటిని కలిపి మొక్క ల మొదలల్లో పోసినట్లయితే ఈ తెగులును నివారించుకోవచ్చునని రైతులకు తెలియజేశారు. మరియు ర బి 2024 సంవత్సరములో సాగుచేసిన పంటలకు ఈనెల 17వ తేదీ నుండి ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం గురించి రైతులందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్. ఏ. ఓ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ90% రాయితీపై స్పీకర్లు, పైపులు,డ్రిప్ పరికరాలు సరఫరా చేస్తున్నట్లు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ఓ. ఏ. చైతన్య కుమార్ వి. హెచ్.ఏ బి. సుస్మిత, వి.ఏ.ఏ. శివ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఫీవర్ సర్వే, సీజనల్,డిసీజెస్, పై అవగాహన కార్యక్రమం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 13.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం,చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని కటకానిపల్లె, చింతల అగ్రహారం గ్రామాలలో ఫీవర్ సర్వే, మరియు సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సి. హెచ్. రమేష్ బాబు,మలేరియా సూపర్వైజర్ కందుల. ఇజ్రాయేలు మాట్లాడుతూ గ్రామాలలో ఫీవర్ సర్వే, మరియు సీజనల్ డిసీజెస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. జ్వర పీడితులను గుర్తించి వారికి పారాసెట్మాల్ మాత్రలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశామన్నారు. ఇంటి పరిసరాల లో నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిప్రజలకు చెప్పామన్నారు. కూలర్లు, ఫ్రిజ్ లు, టైర్లు, కొబ్బరి బోండాలలో, పూలకుండీలలో, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలనిప్రజలను కోరారు. ఈ సీజన్లోవచ్చు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించా ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకటలక్ష్మి,ఆశలు రాజేశ్వరి,సుమలత,ప్రజలు,ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలని ప్రచారం

### ఈనెల 16న శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ బాపూజీ గా పిలువబడుతున్న బలహీన వర్గాల నాయకుడు చేనేత సహకార సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కెరటం కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 16 బుధవారం స్థానిక చేనేత సహకార సంఘం వద్ద పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని పద్మశాలి వ్యాపారస్తులకు కరపత్రలో అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు,శ్రీశైలం నిత్య అన్నదాన సత్రం కార్యదర్శి ఏలే యాదయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, భక్త మార్కండేయ స్వామి దేవాలయ గౌరవాధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, మార్కండేయ స్వామి దేవాలయం కోశాధికారి చేరుపల్లి యల్లయ్య, లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ,ఇన్చార్జి ప్రింట్ మీడియా ముష్మి అంజన్, పోప అధ్యక్షులు పగిడిమర్రి సత్యమూర్తి,వనం బిక్షమయ్య, పగిడిమర్రి విశ్వం, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి "ఎర్రగొండపాలెంలో "జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు : ఝాన్సీ

**57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు...**

**ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవ ర్చుకోవాలని :**

**తహశీల్దార్ బాలకిషోర్**

**గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేస్తే జాతి మనుగడే**

**కష్టం : సి.ఐ.ప్రభాకర్ రావు**

**విజ్ఞాన విశ్వం " గ్రంథాలయాలు " : ఎంఈ ఓ. పి**

**ఆంజనేయులు**

బ్యూరో ఇంచార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎర్రగొండపాలెం గ్రంథాలయ అధికారి కె.ఝాన్సీ పేర్కొన్నారు. బుధవారం నాడు గ్రంథాలయ అధికారి కె.ఝాన్సీ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమానికి తోడ్పాటునందించిన ప్రముఖుల సంస్మరణ కార్యక్రమాలు,కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, విద్యార్థులకు, చిన్నారులకు చిత్రలేఖన,వ్యాసరచన,వక్తృత్వం,క్విజ్, క్రీడల పోటీలు,మహిళా సాధికారిత పై చర్చ ఉంటుందని,ప్రతిరోజు వివిధ అంశాలతో ప్రత్యేక కార్యక్రమాలు వరుసగా నిర్వహింపబడున్నాని అమె తెలిపారు. ఈ యొక్క జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ప్రభుత్వ అధికారులకు,ప్రజా సంఘాల నాయకులకు,సామాజిక సేవ కార్యకర్తలకు,మహిళలకు,రైతులు, విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా గ్రంథాలయ అధికారి కె.ఝాన్సీ కోరడమైనది.



ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ , ఒంగోలు
శాఖా గ్రంథాలయం , ఎర్రగొండపాలెం

14.11.24 : బాలల దినోత్సవం , నెహ్రూ జయంతి , ఉ : 9:00 గం. 5th , 6th class only
గురువారం : చిత్రలేఖన పోటీలు , ఛార్ట్స్ , పెన్సిల్స్ , కలర్స్ మీరే తెచ్చుకోవలయును.
15.11.24 : పుస్తక ప్రదర్శన , ఉ : 9 :00 గం.
శుక్రవారం : ఉ : 10:00 గం , 7th to 10th classes Only మ్యూజికల్ చైర్స్ పోటీలు.
16.11.24 : వ్యాసరచన పోటీ , ఉ :9:00 గం 7th to 10th Classes Only
శనివారం : అంశం : వ్యాధులు - రకాలు , కారణాలు - నివారణ చర్యలు , గ్రంథాలయ పితామహులకి నివాళి. కబడి ,మ : 2:00 గం , 8th to 10th classes only.
17.11.24 : కవి సమ్మేళనం : రచయితల సందేశాలు ,ఉ : 9:30 గం ,ఉ : 11:00 గం.
ఆదివారం : 7th to 10th classes Only. ఎవరి చెస్ బోర్డులు వారే తెచ్చుకోవాలి.
18.11.24 : JR క్విజ్ : ఉ : 10:00 గం ,7th to 10th classes only.
సోమవారం : ఒక్కో పూటకి 4 గ్రూపులు ఒక్కో గ్రూపుకి నలుగురు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్స్ లో ప్రశ్నలు ఉండును.
19.11.24 : వక్తృత్వ పోటీలు : బాలికలకు మాత్రమే ,ఉ : 9:00 గం. అంశం :- రాజకీయాలు (ఇండియాలో కానీ విదేశాల్లో కానీ).
మంగళవారం : ఉ : 10:00 గం ,మహిళలకు ముగ్గుల పోటీలు : ఛార్ట్స్ మీద వేయవలయును కలర్స్ ,ఛార్ట్స్ మీరే తెచ్చుకోవలెను.
20.11.24 : ముగింపు వేడుకలు.
గ్రంథాలయాధికారి :- 99 59 40 53 07

## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలి

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళల ప్రచారం**

**కీర్తిశేషులు కొండ లక్ష్మణ్ బాపూజీ**

**విగ్రహావిష్కరణకు మహిళలు తరలి రావాలి**

**విగ్రహ ఆవిష్కరణ కోసం మహిళలప్రచారం**

**ఇంటింటా బొట్టుపెట్టి ప్రచారం**

**విగ్రహ ఆవిష్కరణ ఆహ్వానిస్తున్న తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళలు**

**హాజరుకానున్న తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్**



దేవరకొండ నీలగిరి వార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తెలంగాణ జాతిపిత దివంగత కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ కాంస్య విగ్రహ ఆవిష్కరణను దేవరకొండ పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనం ముందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక నాయకురాళ్లు తెలిపారు. బుధవారం పట్టణంలోని పాత రామాలయం ,సాయి మారుతి కాలనీ, పాత శివాలయం, తదితర వార్డులలో మహిళలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తిరందాసు శివపార్వతీయులు మాట్లాడుతూ అత్యంత భారీగా నిర్వహించే కొండ లక్ష్మణ్ బాబుజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో హాజరై భోజన ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. చేనేత సహకార సంఘాల ఏర్పాటు చేసిన ఘనత లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. కుల సంఘాలను ఏర్పాటు చేసి తెలంగాణ తొలి మలి దశల లో పనిచేసిన గొప్ప ఉద్యమకారుడు బాపూజీ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండల పరిధిలోని సింగరాజు పల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు కాంట్రాక్టర్తో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరిశీలించారు.
ఈ సందర్భంగా సంబంధిత అధికారులను రిజర్వాయర్కు సంబంధించిన పనుల వివరాలు ప్రస్తుతం చేపట్టాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు పేరిట వేల కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే బాలు నాయక్ విమర్శించారు. కనీసం ప్రాజెక్టుకు నీటివాటా సాధించలేకపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజీ జడ్పీటిసి దేవేందర్ రావు,ముఖ్య నాయకులు యాదగిరి రావు,గోవర్ధన్ రావు,హన్మంతు రెడ్డి,వెంకట్ రెడ్డి, జంగయ్య, లింగమయ్య,శ్రీను, బాధ్య, రాజు,లక్ష్మన్,గోపాల్,వెంకటయ్య,వేట వెంకటయ్య, లక్పతి నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, గడ్డమిది సాయి ఇరిగేషన్ ప్రాజెక్టుల అధికారి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## 16న దేవరకొండకు రానున్న రాపోలు వీర మోహన్

**విగ్రహ ఆవిష్కరణలో పాల్గొననున్న తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్**

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ తొలి మలిదశ పోరాట యోధుడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కారుడు స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ జాతిపిత దివంగత కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్ర మానికి తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ హాజరవుతున్నట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సలహాదారుడు సిరిపోతు శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఆహ్వానితులుగా రాపోలు వీర మోహన్ ను ఆహ్వానించినట్లు శ్రీరాములు తెలిపారు. ఈనెల 16 శనివారం ఉదయం చేనేత సహకార సంఘం భవనం వద్ద లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో పాల్గొని అనంతరం వేలాది పద్మశాలి బిసి, జన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం చేనేత ఐక్యవేదిక యువజన విభాగం మహిళా విభాగం వివిధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఎంపీ సురేష్ శెట్కార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిడిసి చైర్మన్ ముబీన్



జహీరాబాద్ నీలగిరి వార్త 13:
జహీరాబాద్ నియోజకవర్గం చెరకు అభివృద్ధి కౌన్సిల్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ ముబీన్ మంగళవారం సాయంత్రం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సీడీసీ చైర్మన్ ఎంపికకు సహకరించిన ఎంపీ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ సిడిసీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్ కు సి డి సి చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించిన డిఎంహెచ్ వొ డాక్టర్ కోట చలం



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
సూర్యాపేట జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూర్యాపేట జిజిహెచ్ నందు బుధవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం జిజిహెచ్ ఆసుపత్రి లో వైద్య సిబ్బందితో మాక్ కోవిడ్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్ డెంట్ తో చర్చించి కోవిడ్ ముందస్తు చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు. కోవిడ్ పరీక్షా కేంద్రం 24 అవర్స్ కేంద్రాన్ని ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరగా ఎస్టాబ్లిష్ చేయమని చెప్పారు. ఆక్సిజన్ స్టోరేజ్ ప్లాంట్ పరిశీలించి ఆక్సిజన్ గ్యాస్ ప్లాంట్ ను స్టోరేజ్ ప్లాంట్ ను తనిఖీ చేశారు. మైక్రో బయాలజీ ల్యాబ్ ను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ సత్యనారాయణ, మైక్రో బయాలజీ,డాక్టర్ రూతు రమ్య, డాక్టర్ జనార్దన్ , తదితరులు పాల్గొన్నారు.

## " విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలి"

**పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ స్కాలర్ షిప్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో యెన్ యం యం యెస్ (నే మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) కోసం శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించినట్లు పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతు 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ శిక్షణ తీసుకుని ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ ను పొందాల్సి వుంటుందని అన్నారు ప్రతిభ ఆధారంగా ఈ స్కాలర్షిప్ ఎంపిక జరుగుతుంది కాబట్టి పోపా ఆధ్వర్యంలో 10 రోజుల గైడెన్స్ కార్యక్రమాన్ని విషయ నిపుణులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు పోపా సభ్యులు గాజుల ప్రతాప్ మాట్లాడుతు 9 వ తరతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు అనగా మొత్తం 48000 రూపాయలు విద్యార్థి పొందుతారని తెలిపారు మేథమెటిక్స్ ఎక్సపెర్ట్ భైరి రవీందర్ మాట్లాడుతు విద్యార్థిలోని ప్రతిభకు ప్రేరణ కల్గి ఉన్నత చదువుల వైపు మల్లుతారని అన్నారు ఈ సందర్భంగా పోపా ద్వారా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యెన్ఎమ్ఎమ్ యేస్ విద్యార్థులు 80 మంది శిక్షణలో పాలు పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పోపా ప్రతినిధులు గాజుల ప్రతాప్ పతప్ భైరి రవీందర్ మచ్చ ఆనందం చేరాల తిరుపతి దూడం మనోహర్ ఇప్పకాయల ప్రకాష్ తోట శ్రీనివాస్ కనుకుంట్ల తిరుమల ఆంకరపు జ్ఞనోభ గుండెల్లి రవీందర్ గదర్ల మోహన్ ద్యావనపెల్లి పరమేశ్వర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బాధితుడికీ ఎల్ వొ సి అందజేత....

జహీరాబాద్ నీలగిరి వార్త 13:
జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం బడంపేట గ్రామానికి చెందిన సజ్జాపూర్ నర్సింహులు అనారోగ్య సమస్య రావడంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం 2,50,000/ (రెండు లక్షల యాభై వేలు) రూపాయలుఖర్చు వస్తుంది అని వైద్యులు తెలుపడంతో బాధితుడికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ని సంప్రదించగా తక్షణమే వారు స్పందించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్ల%ఒ%భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల సహాకారంతో బాధితుడు నర్సింహులు కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ వొ సి ని విడుదల చేయించారు. ఈ ఎల్ వొ సి ని జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడు నర్సింహులు కుటుంబ సభ్యులకు కీ అందించారు. ఈ



కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంలింగా రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విద్యార్థి యువకులు ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**ఎస్సీ వర్గీకరణ అమలును విస్మరిస్తే రేవంత్ రెడ్డికి పుట్టగతులుండవు.**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
విద్యా,ఉద్యోగ , సంక్షేమ ఆర్థిక రాజకీయ రంగాల్లో మాదిగ జాతి సమగ్రాభివృద్ధి చెందడమే లక్ష్యంగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిర్మాణంలో మాదిగ యువకులు ,విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్ ఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఇంజం వెంకటస్వామి మాదిగలు పిలుపునిచ్చారు.బుధవారం ఎమ్మార్పీఎస్ , ఎమ్ ఎస్పీ మరియు అనుబంధ సంఘాల ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశం సూర్యాపేటలోని బాబు జగ్ జీవన్ రామ్ భవన్‌లో చింత వినయ్ బాబు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ,ఇంజం వెంకటస్వామి మాదిగలు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడిన తర్వాతనే మాదిగ జాతికి ఆత్మగౌరవం, గుర్తింపు వచ్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం లక్ష్యసాధన కోసం ఏకంగా భారత ప్రధానమంత్రిని కూడా కదిలించిన చరిత్ర ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణలో ఉన్న న్యాయబద్ధతను గుర్తించిన సుప్రీంకోర్టు ఆగస్టు 1 వ తేదీన ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చారిత్రక తీర్పును ఇచ్చిందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగ జాతికి అన్యాయం చేస్తున్నాడని అన్నారు. నిండు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకువచ్చే మొదటి రాష్ట్రం తెలంగాణను నిలబెడుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ హామీని



విస్మరించి మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేశాడని అన్నారు. అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలు 11062 టిచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు ముఖ్యమంత్రి అన్యాయం చేశాడని అన్నారు. కనుక ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాదిగ బిడ్డలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ పునర్నిర్మాణంలో మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు యువకులు పెద్దసంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.15 రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన మండల ,గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్, ఎంఎస్ పి నాయకులు జనకిరామయ్య చౌదరి ,కందుకూరి సోమన్న మాదిగ, యాతాకుల రాజన్న మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, మల్లెపాక వెంకన్న మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, బకరం శ్రీను మాదిగ, ఇరిగి శ్రీశైల%శీ% ఏపూరి రాజు మాదిగ, నల్లచ%శీ%ద్రస్వామి మాదిగ దుబ్బ రామకృష్ణ మాదిగ బోడ సునీల్ మాదిగ, ములకపెల్లి రవి మాదిగ, చింత జాన్ విలాస్సన్,మాచర్ల సైదులు మాదిగ, ఎర్ర వీరాస్వామి మాదిగ కొండపల్లి ఆంజనేయులు మాదిగ,మంద శంకర్ మాదిగ, అడేపు నాగార్జున మాదిగ మెడీ శంకర్ మాదిగ, మదుపు శ్రీను మాదిగ , పండింటి నవీన్ మాదిగ,బొజ్జ చిన్న మాదిగ బొజ్జ వడంకన్న మాదిగ, ములకపెల్లీ మల్లేష్ మాదిగ, చెరుకుపల్లి సతీశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 13:
మండల కేంద్రంలో జడ్పీహెచ్‌లో టిఎస్ యుటిఎఫ్ మండల మహాసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల అధికారిగా విచ్చేసిన గేర నరసింహ మాట్లాడుతూ అధ్యయనం సామాజిక స్పృహ తో ముందుకు వెళ్తున్న సంఘం యుటిఎఫ్ అని తెలియజేశారు. మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగువెల్లి నర్సిరెడ్డి ని రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల యొక్క సంక్షేమం కోసం వారి కుటుంబాల సంక్షేమం కోసం కుటుంబ సంక్షేమ నిధి అనే పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 31 మంది మరణించారు, వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు లక్షల చొప్పున ఒక కోటి 86 లక్షల రూపాయలను అందజేయడం ఈ రాష్ట్ర చరిత్రలో టిఎస్ యుటిఎఫ్ సాధించిన గొప్ప విజయం గా భావిస్తున్నామని వారు అన్నారు. తదనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా జింకల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా కస్పరాజు వెంకన్న ఉపాధ్యక్షులుగా ఏం వెంకటేశ్వర్లు ,కొండమీది కృష్ణవేణి కోశాధికారిగా శ్రవణ్ కుమార్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా భూతం భక్తుల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది .ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల విద్యాధికారి



మల్లికార్జున రావు , నాంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, చింతపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు మరియు మండల బాధ్యులు జంపాల అనిల్, ఆనంద్ బాబు, పున్న కృష్ణయ్య, పల్లెటి వెంకటయ్య ,బక్క దివంత, సతీష్ ,గిరి , సాధిక్,మమత నియామత్, శిరీష, తబుసం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పల్ల నర్సిరెడ్డి ట్రస్ట్ మెమోరియల్ ఆధ్వర్యంలో లక్ష రూ. వ్యయంతో పాఠశాలకు ఆర్వో ప్లాంట్ బహూకరణ**

**పాఠశాల పూర్వ విద్యార్థి కీర్తిశేషులు పల్ల నర్సిరెడ్డి కుమారుడు పల్ల శ్రీకాంత్ రెడ్డి**



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ మండలంలోని పడమటిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పదవ తరగతి 1991-92 బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించిన పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్ల శ్రీకాంత్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థుల సమావేశంలో తండ్రిగారైన కీర్తిశేషులు పల్ల నర్సిరెడ్డి మెమోరియల్ ట్రస్టును ఏర్పాటు



చేసినట్లు తెలిపారు. పల్ల నర్సిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాను చదువుకున్న పాఠశాల విద్యార్థుల కోసం స్వచ్ఛమైన మంచి నీరు అందించడం కోసం ఆర్వో వాటర్ ప్లాంటును అందిం చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్ల వెంకటరెడ్డి, సైన్స్ ,మ్యాస్, ఇంగ్లీష్, బోధించే ఉపాధ్యాయులు నల్లమాద నారా యణరెడ్డి ,పగిడిమర్రి సత్యమూర్తి ,వంగాల అల్వాల్ రెడ్డి, ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఈ. కొమరెల్లి, ఎన్. తిరుపతిరావు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి చిన్ననాటి జ్ఞాపకా లను పూర్వ విద్యార్థులతో ఆప్యాయంగా ఆనందంగా ఒకరికి ఒకరు కలుసుకొని సంతోషాల మధ్యన ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్వో వాటర్ ప్లాంట్ బోరు మోటర్ ను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తాను పాఠశాల రుణం తీర్చుకోలేనని ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తు ఇచ్చిన పాఠశాలను ఎన్నటికీ మర్చిపోలేము అని తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీకాంత్ యొక్క దాతృత్వాన్ని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న నాయక్ ,మాజీ సర్పంచ్ యాదయ్య ,విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి మాజీ చెర్మన్ వై.నరోత్తం



జహీరాబాద్ నీలగిరి వార్త 13:
జహీరాబాద్ పట్టణం పస్తాపూర్ గ్రామంలోని యస్.వి. కన్వెన్షన్ హాల్ లో బుధవారం జరిగిన డాక్టర్ యస్. చంద్రశేఖర్ తనయుడి వివాహానికి టిఎస్ఎస్ సిసిడిసి మాజీ చెర్మన్ వై.నరోత్తం హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకల్లో వారితోపాటు మాజీ సర్పంచ్ శంకర్, అల్లాడి శంకర్, రాజేష్ ఎన్ టీవీ రిపోర్టర్, చెంగల్ జైపాల్, మాణిక్ ప్రభు గౌడ్, వేణు గోపాల్, అప్పం శ్రీకాంత్, దండి విఠల్, తదితరులు ఉన్నారు.

## నేటి నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**



జహీరాబాద్ నీలగిరి వార్త 13:
జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ లో ఉన్న పీఫ్, ఈ ఎస్ ఐ జమచేయాలని, పీ ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించినా పరిష్కరించ కుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిర్లక్షంగా వ్యవహరించడం సరైంది కాదని, అందుకే రేపటి నుండి సమ్మె చేయడం జరుగుతుందని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఫ్, ఈ ఎస్ ఐ డబ్బులు జమ చేయాలని, విత్ డ్రా సమస్యని పరిష్కారము చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. తక్షణమే సమస్యను పరిష్కారం చేయాలని, లేనియెడల ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీఐటీయూ యూనియన్ నాయకులు కామయ్య, శ్రీనివాస్, యశోద, చంటి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 13:
మండలంలోని దామెరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సమగ్ర ఇంటింటికుటుంబసర్వే ఎన్యూమరేటర్ల కులసర్వే ఫార్మాట్లోఎటువంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తగా సర్వే చేపడుతున్నారు.

## ఆర్డీవో ఆధ్వర్యంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో వేములవాడ అర్బన్ తాహసిల్దార్ కార్యాలయంలో వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం మళ్ళీ ఈనెల 23 నుండి డిసెంబర్ నెల 9 వ తేది వరకు ఉంటుందని ఆర్డీఓ తెలిపారు అర్హులైన పట్టభద్రులు మరియు టీచర్స్ ఓటును నమోదు చేసుకోవాలని ఆర్డీఓ గారు కోరారు స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 31 వరకు కొనసాగునన్నారు. డిసెంబర్ 31 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు ఇట్టి సమావేశమునకు రాజకీయపార్టీల ప్రతినిధులు నిత్యానంద రావు కాంగ్రెస్ మైలారం రాము బిఆర్ఎస్ పిస్నింటి హన్మా%శీ%ుల్లు బిజెపి రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మండల తాసిల్దార్ యస్.మహేష్ కుమార్ మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ గారలు పాల్గొన్నారు.

## మెరుగైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు: కార్పొరేటర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్‌లోగల పాపిరెడ్డి నగర్ నుండి జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం వరకు చేపట్టిన లింకు రోడ్డు పనులను మరియు రాజీవ్ గృహ కల్ప లోని పలు సీసీ రోడ్డు పనులను ఏఈ భాస్కర్ తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అనంతరం కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతాల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు. దాదాపుగా రోడ్లు పూర్తవ్వగా మిగిలిన కొన్ని చోట్ల నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల్లో పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తిలు, కాలనీల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్వర్లు, లింగ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధారాణి, కుమారి, శశికళ, పద్మిని, కీర్తి, పుష్ప, విశాల్, తిరుపతి రావు, శ్రీను, రెబెక, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్‌లో వస్తువులు బుక్ చేస్తే, వారు ఇచ్చిన డేట్ కు కూడా పంపించని వైనం అమెజాన్ కాంపెనీదే

**ఇకనైనా తమ కంపనీ ఇచ్చిన డేట్ కె వస్తువులు పంపించాలన్న కస్టమర్లు**







షాద్ నగర్ నీలగిరి వార్త

షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆన్లైన్ లో అమెజాన్ కంపెనీలో షూ బుక్ చెసుకున్నాడు కంపెనీ వారు ఇచ్చిన తేది నవంబర్ 10కానీ ఇప్పటి వరకు కూడా షు పంపించకుండ ఉన్నటువంటి అమెజాన్ కంపెనీ నిర్లక్ష్యం, ప్రతి ఒక్కరు తమ అవసరాల కొరకు ఆన్లైన్ లో వస్తువులు బుక్ చేసుకుంటారు. వారు ఇచ్చిన తేది అయిపోయిన కూడా వస్తువు పంపించలేదు.కనుక ప్రతి ఒక్క కస్టమర్ కూడా సకాలంలో వస్తువులు పంపించాలని అమెజాన్ కాంపెనీని కోరుతున్నాను కస్టమర్, ఈ విషయాన్నీ తెలుసుకుని సమయానికి వస్తువులు అందించాలని కోరారు.

## సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ సవరణ చేయుటకై విజ్ఞప్తి

**పోలాస నరేందర్ మాజీ అధ్యక్షులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులానికి బదులుగా కులవృత్తులనే 5 కులాలుగా చూపిన దానిని సవరణ చేయుటకై రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపము విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులమునకు చెందిన వారు పుర్వము నుండి 5 వృత్తులు చేసుకుంటూ జీవనాన్ని సాగుతున్నారు కమ్మరి (ఇనుము పని) వడ్రంగి (కర్రపని) కంచరి (ఇత్తడి) శిల్పి (రాతి) అవుసుల (బంగారం) పనులు మొదలగునవి విశ్వబ్రాహ్మణుల(విశ్వకర్మ)ల కుల వృత్తులు విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులవృతులను రాష్ట్ర ప్రభుత్వం చేపత్తుచున్న సమగ్ర కుల సర్వేలో నెంబర్ 75 76 77 78, కాలాలలో వృతులనే కులాలుగా చూపించారు విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులము బిసి బి"గ్రూపు సీరియల్ నెంబర్ 21కనుక సమగ్ర కుల గణనలో వృత్తులను కులాలుగా చూపించిన వాటిని సవరణ చేసి 5 కాలములలో చూపిన వృత్తులను తొలగించి ఒకే కాలమును ఏర్పాటు చేసి అందులో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులమని చేర్చగలరనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను గత ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులము గానే గుర్తించి ఎన్నో జీఓలను జారీ చేయడం అంతే కాకుండా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) పేరిట ప్రభుత్వం సంఘ భవనానికి నిధులు మంజూరీ చేసి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని కూడ కేటాయించడం జరిగింది కులం పేరిట కుల గణన జరిగితే ప్రస్తుతం ఉన్న 20 లక్షల విశ్వబ్రాహ్మణులకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్య పరంగా ఉద్యోగ పరంగా న్యాయం జరుగును విశ్వబ్రాహ్మణ కులాన్ని వదిలి విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)కులవృతులైన ఇనుము కర్ర ఇత్తడి రాతివెండి బంగారు వృతులను కులాలుగా బావించి కులగణన చేస్తే విశ్వబ్రాహ్మనుల సంఖ్యా బలం తగ్గి అన్ని విధాలుగా అన్యాయం జరుగును. ప్రభుత్వం చేపట్టుచున్న సమగ్ర కులగణన సర్వే పత్రం ను సవరించి మాకు న్యాయం చేకుర్చగలరని కోరుచున్నాము రానున్న స్థానిక సంస్థల్లో చట్ట సభల్లో విశ్వబ్రాహ్మణ లను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని జనాభా ప్రాతిపదికపై సీట్లు కేటాయించాలని విశ్వబ్రాహ్మణ ఆర్థిక కార్పొరేషన్ కు అధిక నిధులు కేటాయించి ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లాలని విశ్వబ్రాహ్మణ కులవృత్తులు అంతరించిపోకుండా విశ్వబ్రాహ్మణ ఆర్థిక కార్పొరేషన్ ద్వార సబ్సిడీ పైన రుణాలను అందించి ఆదుకోవాలని కోరుచున్నాను అని తెలిపారు.

## రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి



**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

లింగంపల్లి డివిజన్, హుడా ట్రేడ్ సెంటర్ కాలనీ లో రోడ్ వేయడానికని తవ్వేసి నెల రోజులు అవుతున్న పట్టించుకోలేదని, దీనివలన ఇద్దరు క్రిందపడి గాయాలు అయ్యాయని అలాగే వాహనదారులు, ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ , కాలనీ లోపలికి ఎవరైనా రావాలంటే భయపడుతున్నారని, కాలనీ వాసులు తెలియజేయగా కాలనీ లో లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేశ్ తో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు , కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, కాలనీ లోనీ గర్భిణీ మహిళలు, వృద్దులు కనీసం నడవటానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు, సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్ పనులు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, వారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు, నిధులు సరిపోని పక్షంలో ఎంపీ నిధుల ద్వారా అయిన పూర్తి చేయిద్దమని కాలనీ వాసులకు హామీ ఇవ్వగా వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రాజాయాదవ్,వనం నాగరాజు,పాశం రాజ,పాశం రాజ్ కుమార్,పాశంరాజు, చిన్నబాబు, రంజిత్, వెంకట రమణ, శేషు,మహేష్ ,శ్రీధర్, ఎస్ జి టవర్స్ ప్రతినిధులు,శ్రీ గంగా ఫార్చ్యూన్ ప్రతినిధులు, ఎల్ వి యు అపార్ట్మెంట్ ప్రతినిధులు, సాయి సద్గురు అపార్ట్మెంట్ వాసులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల ప్రభుత్వం ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులు టి శాంత కుమారి తెలుగు పండితురాలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మర్రిమడ్ల కి కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో (టీఎస్ మేసా) తెలంగాణ స్టేట్ మైనారిటి ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ అద్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా విద్యవ్యాప్తికి విశేష సేవలు అందించిన దివంగత నేత భారత దేశ తొలి విద్యాశాక మంత్రి మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గొన్న మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది ఇందులో శాసన సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని దేష భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చి దిద్దబడుతుందని అన్నారు.తల్లితండ్రి తర్వాత గురువే పిల్లలకు దైవం లాంటి వ్యక్తి అని అన్నారు గురువు లేకుంటే సమాజం చీకటితో నిండిపోయి అజ్ఞాన అందకారంతో ముందుకు కదలలేని స్థితిలోకి మారిపోతుందని అన్నారు ఈ సమాజానికి ఉపాధ్యాయులే దిక్సూచి ఊపిరి అని అలాంటి ఊపిరిని సన్మానించుకోవడం మన పూర్వజన్మ సుకృతం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వంగ మహేదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ యూనివర్సిటీలతో పాటుగా ధీటుగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యను అందిస్తుంది

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎట్ యువర్ డోర్ స్టెప్ అనేటువంటి నినాదంతోని గత 40 సంవత్సరాల నుంచి లక్షలాది మంది విద్యార్థులకు విద్యనందిస్తుంది. అంబేద్కర్ యూనివర్సిటీలో చదివినటువంటి చాలామంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ కామారెడ్డి స్టడీ సెంటర్లో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్, కామారెడ్డి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా. ఎ.సుధాకర్ విలేకరులతో విషయాన్ని చెప్పారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నాణ్యమైనటువంటి విద్యను తో పాటుగా నైపుణ్యతతో అందిస్తుంది. ప్రామాణికమైనటువంటి గ్రంథాలను కూడా ఆ విద్యార్థులకు అతి తక్కువ ఖర్చుతోనే విద్యను అందిస్తుంది. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి చదువుకునే ఆసక్తి ఉన్నటువంటి మహిళలు కావచ్చు చిరు ఉద్యోగులు కావచ్చు ఈ అంబేద్కర్ యూనివర్సిటీ అందించిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేస్తున్నాం. 2024-25 విద్యా సంవత్సరానికి అంబేద్కర్ యూనివర్సిటీ అడ్మిషన్లు చివరి తేదీ నవంబర్ 15వ తేదీ అని వివరించడం జరిగింది. రెగ్యులర్ యూనివర్సిటీలతో పాటుగా ధీటుగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యను అందిస్తుంది. చాలా తక్కువ ఫీజు తోని నాణ్యమైన విద్యను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందిస్తుంది. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ చదివినటువంటి విద్యార్థులు సివిల్ సర్వీసు నుంచి అన్ని రకాలైనటువంటి ఉద్యోగ పరీక్షలు రాసుకునే అవకాశం ఉంది. దీంట్లో ఎలాంటి అనుమానం లేకుండా మీరు అంబేద్కర్లో చేరేటువంటి అవకాశం ఉంది అడ్మిషన్లు నంబర్ 15 చివరి తేదీ వివరాల కోసం వెబ్సైట్లో మీరు రిజిస్ట్రేషన్ చేసి సంబంధిత స్టడీ సెంటర్ లో సంప్రదించండి. ఈ సమావేశంలో జాట్ బాపురావు రమేష్ కౌన్సిలర్ పాల్గొన్నారు. వివరాల కొరకు 7382929695 సంప్రదించగలరు.

## సామూహిక కార్తీక దీపోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన ఆలయ ఉపప్రధానార్చక నమిలకొండ రాజేశ్వర్ శర్మ.కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు 2 నవంబర్ శనివారం నుండి 1వ తేదీ డిసెంబర్ ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఆలయ ఉప ప్రధాన అర్చక నమిలకొండ రాజేశ్వర్ శర్మ జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు ఈ నేపథ్యంలో స్థానిక రాజన్న ఆలయ భజన బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**సామూహిక కార్తీక దీపోత్సవం**



రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంను సుహాసినీలచే సా 6:00 గంల నుండి రాత్రి 8:00 లకు వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చక దుమాల నాగరాజు శర్మ కట్టూరి కృష్ణ సంతోష్ మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా సదర్ కార్యక్రమం పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

వేల్పుల యాద మల్లయ్య యాదవ్ పిలుపు మేరకు , శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కులమే బలం అని అన్నారు ఐక్యమత్యమే మహాబలమని ప్రభుత్వం అధికారికంగా సదర్ కార్యక్రమా న్ని ప్రకటించడం యాదవుల పండుగ ఉమ్మడి పది జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు యాదవులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు విద్యా వైద్యం ఆరోగ్యం రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర ఉండాలని అన్నారు ప్రభుత్వాల నుంచి వచ్చే ఫలాలని అందిపుచ్చుకోని అభివృద్ధి చెందాలని అన్నారు కార్యక్రమంలో అందెల కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షులు గొర్ల జస్వంత్ యాదవ్, మహేందర్ యాదవ్, మైపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, వంశీ యాదవ్, రాఘవేందర్ యాదవ్, రమేష్ యాదవ్, అశోక్ యాదవ్, రాజమల్లు యాదవ్, వేదాన్ష్ యాదవ్.

## కోటి దీపోత్సవంలో శివార్చన చేసిన శోభారాజు బృందం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కోటి దీపోత్సవంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు వారి శిష్యులు వాసంతి, రన్విత, అక్షయ, సువర్ణ, మానస పటేల్, అభిరామ్, సౌమ్య, డా. శశికళ, సుధా రమణి, బి. వి. శర్మ కలిసి "ఆద్య అమరేశ", "అంబికే జగదంబికే", శ్రీ కాశీ విశ్వనాథుని స్తుతిస్తూ శోభారాజు స్వీయ రచనలో కొన్ని పాటలు మరియు "కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు", "వెదుకొందామా" వంటి బహుళ ప్రజాదరణ పొందిన అన్నమయ్య సంకీర్తనలతో భక్తి పూర్వకంగా ఆలపించారు. వాయిద్య సహకారం కీబోర్డ్ మీద "రాజు", తబలా మీద "జయ కుమార్" సహకారం అందించారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ శోభారాజు ని, వారి బృందాన్ని కార్యక్రమ నిర్వాహకులు సత్కరించారు.

## హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్ తెర రజినీకాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొడ్డు బిక్షపతి గౌడ్



హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 13):

తెలంగాణ హై కోర్టు అదనపు అడ్వకేట్ జనరల్ రజినీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన హయత్ నగర్ కోర్టు బార్ అసోషియేషన్ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా లీగల్ సెల్ చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పెండింగ్ బిల్లు లను వెంటనే విడుదల చేయాలని డి ఇ ఒ రాజుని కలిసిన పి ఆర్ టి యు తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్ రావు.

# మాదక ద్రవ్యాలపై అవాహన కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మోడల్ స్కూల్ సదాశివనగర్ లో ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో నార్కోటిక్స్ విభాగం, కళాబృందం, షీటీం, సైబర్ క్రైమ్, ఏహెచ్ టియు గురించి అవగాహన కల్పించనైనది. నార్కోటిక్ టోల్ ఫ్రీ నెం. 1908 లేదా 8712671111, షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు, కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్లు 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ఈ కార్యక్రమానికి నార్కోటిక్ టీం డీఎస్పీ సోమనాథం, ఇన్స్పెక్టర్ పూర్ణేశ్వర్, ఎస్ఐ రంజిత్, కళాబృందం సభ్యులు శేషారావు, సాయిలు, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాజంపేట మండల కేంద్రంలో ని ఎంపీ డివో కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటి పల్లి వెంకటరమణారెడ్డి. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, బిజెపి నాయకులు దేవిరెడ్డి గంగారెడ్డి, రమేష్, మనోహర్ రెడ్డి,రాజిరెడ్డి దగ్గరి నరేష్ బాలు, సతీష్, నాయిని ప్రశాంత్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి
- అన్ని స్థాయిల అధికారులకు పరీక్షల నిర్వహణ పై శిక్షణ
- గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, ఆర్సిఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, గాడ్జెస్,ఎలక్ట్రానిక్ పరికరాలు, అనుమతి లేని సామాగ్రిని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. సెంటర్ లలో సి.సి . కెమెరాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.
పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహా రెడ్డి, ఆర్సిఒ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ధాన్యం, పత్తి కొనుగోళ్ళు, సమగ్ర ఇంటింటి సర్వే, నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల, గ్రూప్-3 పరీక్షలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, గ్రూప్-1 పరీక్షలు మాదిరిగానే నవంబర్ 17, 18న జరిగే గ్రూప్-3 పరీక్షలను పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నా పత్రాలు, ఓఎంఆర్ షీట్ల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులను చెక్ చేసేందుకు అవసరమైన సిబ్బంది ఏర్పాటు, తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు నిర్వహించాలని సిఎస్ తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహా రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించి, ట్యాబ్ ఎంట్రీ త్వరగా చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్









కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించి, ట్యాబ్ ఎంట్రీ త్వరగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం యొక్క తేమశాతం పరిశీలించి, నిబంధనల మేరకు కొనుగోలు చేయాలనీ, కొనుగోలు చేసిన ధాన్యం ను సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. రైతులకు రెండు, మూడు రోజుల్లో చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ రహీముద్దీన్, సెంటర్ ఇన్చార్జి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ను పకడ్బందీగా అన్ని అంశాలకు సంబంధించిన వివరాలను ప్రతీ ఇంటి యజమాని నుండి సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ గ్రామంలో చేపడుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీచేసిన ప్రశ్నావళి ప్రకారం ప్రతీ ఇంటిలోని వారి నుండి పూర్తి సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని తెలిపారు. కుటుంబం లోని ప్రతీ ఒక్కరి సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, మండల పరిషత్ అధికారి సబిత, తదితరులు పాల్గొన్నారు.

# యువత అంతా బీజేపీ వైపే

- ప్రతి యువకుడిని కలిసి బీజేపీ సభ్యత్వం చేయించాలి
- బీజేపీ సభ్యత్వ నమోదు లో బీజేవైఎం కీలక పాత్ర పోషించాలి
- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు అధ్యక్షతన బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ యువత అంతా బీజేపీ వైపే ఉన్నారని, ప్రతి యువకుడిని కలిసి బీజేపీ సభ్యత్వం చేయించాల్సిన భాధ్యత ప్రతి బీజేవైఎం కార్యకర్త పై ఉందని అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు లో బీజేవైఎం కీలక పాత్ర పోషించాలనీ సూచించారు. నరేంద్ర మోది పథకాలు, బీజేపీ సిద్ధాంతాలు ప్రజలకు వివరించి సభ్యత్వం చేయించాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అరవింద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, బీజేవైఎం నాయకులు రాజేష్, భరత్, రాజ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీ అరవింద్







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం లో గన్నారం గ్రామంలో ధాన్యం కనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎంపీ అరవింద్. పాల్గొన్న నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్ మరియు కార్యకర్తలు.
ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకుని విలేకరులతో ఎంపీ.అరవింద్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతుల వ్యతిరేక పార్టీ అని రైతులను మోసం చేస్తుందని ఏడాదికాలంగా రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేర్చక తుంగలో తొక్కిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా! పక్క రాష్ట్రంలో మీ గురువు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఉపయోగ పనులు చేపడుతూ 10 లక్షల కోట్ల రిలయన్స్ గ్యాస్ పెట్టుబడులను ఆహ్వానించాడని దీంతో రెండున్నర లక్షల ఉద్యోగాలు మరియు ప్రతి రైతుకు ఒక ఎకరానికి అదనంగా 30 వేల రూపాయలు లాభం చేకూరుతుందని అన్నారు. నీవు చంద్రబాబు శిష్యుడు అయితే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపు లేకుంటే నీవు కేసీఆర్ శిష్యుడుగా ప్రజలు అనుకుంటారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయిలో వడ్లు జరగలేదని,సన్నాళ్లకు 500 ఇస్తానన్న బోనస్ ఇప్పటికి అందించాలని. రాష్ట్ర ముఖ్యమంత్రి క్వింటాల్కు నాలుగున్నర కిలోలు కడతా తీస్తున్నారని రెండు లక్షల రుణమాఫీ ఇంకా అందించ లేక మోసం చేశాడని ప్రజలు గ్రహిస్తున్నారని ఎంపీ. అరవింద్ అన్నారు. ఏడాది సంవత్సరం పాలన పూర్తి అయినా కానీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయక తుంగలో తొక్కారని ఏడాది పాలన తర్వాత అయినా రేవంత్ రెడ్డి తీరు మారుతుందని ఆశించిన రైతుల పరిస్థితి పొయ్యి మీద నుండి పెనం మీద పడ్డట్టు అయిందని విమర్శించారు.ఇంత సమయం ఇచ్చిన భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ తీరు మారలేదని మరొక కేసీఆర్ గా పాలన కోనసాగిస్తున్నాడని అన్నారు. వచ్చే ఖరీఫ్ లో రైతులకు అండగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోతలకు ముందుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించే ప్రక్రియ చేస్తామన్నారు.భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ప్రకంపనలు వస్తున్నాయని అధికారంలో చేతులో లేక ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసొచ్చానని చెప్పడం విడ్డూరమన్నారు. రాష్ట్రంలో సర్కార్ను నిలదీయలేక జాతీయస్థాయిలో ఎవరు గొప్ప కొరకు వెళ్లి ఏం సాధించావని నిలదీశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్, మండల బిజెపి అధ్యక్షులు రాజన్న బిజెపి సీనియర్ నాయకులు కే.పి.రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లుసీసాలో బల్లి.. ఆస్పత్రి పాలైన వ్యక్తి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కల్లు సీసాలో బల్లి వచ్చిన ఘటన బుధవారం రెంజల్‌లో చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి చిన్న యాదగిరి కల్లు తాగేందుకు ఒకటో నంబర్ కల్లుబట్టికి వెళ్లాడు. కల్లు తాగుతుండగా, అందులో బల్లి కనిపించింది. దీంతో వెంటనే కల్లుబట్టి నిర్వాహకులకు చూపించగా, వారు సీసా పారవేసేందుకు యత్నించారు. దీంతో అక్కడే ఉన్న పలువురు అడ్డుకుని నిర్వాహకులతో ఘర్షణకు దిగారు. కాగా యాదగిరి అప్పటికే సగం వరకు కల్లు తాగడంతో వాంతులు చేసుకున్నాడు. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో బోధన్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నాడు.

# జిమ్‌ని ప్రారంభోత్సవం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా ఎస్.ఆర్. గార్డెన్ దగ్గర్లో నూతన జిమ్ "మజిల్ మానియా" ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియు నాయకులు, జిమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెండ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లాభిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి తెలిపారు. పాఠశాలలో మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డిని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు.

# రక్తదానం చేసిన కనికరపు రాకేష్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో రక్తహీనతతో బాధపడుతున్న వేములవాడ పట్టణానికి చెందిన వ్యక్తికి కాంగ్రెస్ పట్టణ యువనేత కనికరపు రాకేష్ అనే యువకుడు బుధవారం రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు ఇప్పటికే 13 సార్లు రక్తదానం చేసిన రాకేష్ ను పలువురు అభినందించారు ఇక్కడ కిషోర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో న్యూస్

తల్లాడ మండల పరిధిలోని స్టాప్లెరిచ్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ మిల్లులో ఏర్పాటు చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా మద్దతు ధర పత్తి కొనుగోలు చేస్తూ..రైతులకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తే స్థానిక పోలీసుల సమాచారం ఇవ్వాలని సూచించారు. మరిన్ని సీసీఐ కేంద్రాలను సందర్శించనున్నట్లు తెలిపారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో నవంబర్ 13:

ఖమ్మం లోని మామిళ్ళగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ కళావతి భాయి బుధవారం తనిఖీ చేశారు . హెల్త్ సెంటర్ లో ఆరోగ్య సేవలను, ఫార్మసీ, ల్యాబ్ , వాక్సిన్ లను పరిశీలించి, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యం వహించరాదనీ అలాగే రోగులను ఆప్యాయత తో చూసి సరైన పరీక్షలు, చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా మాతా శిశు సంక్షేమం, అసంక్రమణ వ్యాధులు నియంత్రించే కార్యక్రమం, చిన్న పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాల సేవలు ప్రజలకు అందించాలని, అందించిన సేవలను ఎప్పటికప్పుడు %ఎవీ×ూ% లో అప్ డేట్ చేయాలని సూచించారు. తదనంతరం ఎదులాపురం హెల్త్ సబ్ సెంటర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు, వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ చూసారు. అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న డైట్ ను పరిశీలించి, పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వారికీ అందిస్తున్న డైట్, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం గురించి స్థానిక ఏ ఎన్ ఎమ్ సహకారం తీసుకొని సేవలు అందించే క్రమంలో సహకారన్ని అందించాలని చెప్పారు.–

## సిపిఐ డివిజన్ కార్యదర్శిగా కల్లూరి



నీలగిరి వార్త భద్రాచలం :

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా కల్లూరు వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక చోటు చేసుకుంది. గతంలో రెండుసార్లు డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన కల్లూరి పార్టీ కెనలేని సేవలు చేశారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర సమితి సభ్యులుగా, గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులుగా కొనసాగుతున్నారు. మరోసారి డివిజన్ పార్టీ బాధ్యతలను పార్టీ ఆయనకు అప్పగించింది. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సిపిఐ ని గ్రామ గ్రామాన విస్తరింప చేసేందుకు కృషి చేస్తానని, డివిజన్ వ్యాప్తంగా సిపిఐ వందేళ్ళ జయంతి వేడుకలు నిర్వహించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్ వితరణ

### లయన్స్ క్లబ్ చేయూత



ఖమ్మం, నీలగిరి వార్త నవంబర్ 13:

ఓ నిరుపేద కుటుంబానికి ఖమ్మం లయన్స్ క్లబ్ కుట్టు మిషన్ ఉచితంగా అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించింది. కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన కుక్క నాగేంద్ర కుటుంబం అతి పేదరికం అనుభవిస్తుంది. నాగేంద్ర కూలి పనులు చేసుకుంటుండగా, భర్త వినోద్ ఆటో నడుపుతూ కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. ఆటో కిరాయిలు సరిగా దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు తమ కమిటీతో చర్చించి ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు 7500 రూపాయల విలువ గల కుట్టు మిషన్ ను బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నాగేంద్ర దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి గోవిందరావు, పిడిజిలు లయన్ డాక్టర్ రాఘవ రెడ్డి, లయన్ మురళీధర్ రావు, లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రరావు, విశ్వేశ్వరరావు, మల్లికార్జున్, దుర్గాప్రసాద్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ముద్దుబిడ్డ శ్రీరామ్ త్రివేణికి "డాక్టరేట్"

భద్రాచలం నీలగిరి వార్త :

భద్రాచలం లో నివసిస్తున్న శ్రీరాం దత్తాత్రేయ ధనలక్ష్మి గారి చిన్న కుమార్తె శ్రీరామ్ త్రివేణి పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు. ఈమె ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షహరాన్ పూర్ లో ఉన్న గ్లోకల్ విశ్వవిద్యాలయంలో గైడ్ ప్రొఫెసర్ క్రిషన్ పాల్ గారి ఆధ్వర్యంలో "ఎంపిక చేసిన పప్పు ధాన్యాల పంటలలో వేరుముడి నిమటోడ్ ల ముట్టడిపై వాయు కాలుష్య కారకాల ప్రభావం పైన అధ్యయనం "అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ వరించింది. త్రివేణి డాక్టరేట్ సాధించడం అనేది వారి నాన్నగారి యొక్క కోరిక అని ప్రస్తుతం ఆయన దివంగతులవడం వలన, ఈ ఆనంద సందర్భాన్ని వారి నాన్న గారితో పంచుకోలేకపోవడం చాలా బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచల మండల కేంద్రానికి చెందిన ధనలక్ష్మి ,దత్తాత్రేయ దంపతులకు నలుగురు పిల్లలు. వారిలో ఇంటికి చిన్నమ్మాయి త్రివేణి. నాన్న దత్తాత్రేయ పోలీసు ఉద్యోగం చేస్తూ, నలుగురు పిల్లల్ని ఉన్నత స్థాయి చదువులని చదివించారు ఇప్పుడు ఫ్యామిలీలో అంతా ఖాకి యూనిఫాం లో ఉన్నవారే అధికం. భద్రాచలంలో వీరిని పోలీస్ కుటుంబం అని పిలిచేవారు. త్రివేణి కూడా పోలీసు ఉద్యోగాన్ని కోరుకున్నారు కానీ కొన్ని అనివార్య కారణాల వలన పోలీస్ కాలేకపోయారు. దీంతో నాన్న దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని కష్టాలను, కన్నీళ్లను



అధిగమిస్తూ త్రివేణి ను పీజీ వరకు చదివించారు. ఈమెకి 2011వ సంవత్సరంలో పవన్ నారాయణతో వివాహమయింది. వీరికి ఇద్దరు పిల్లలు శ్రీవత్స, వృక్ష ఉన్నారు. 2018 నుంచి ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ మహబూబ్నగర్ లో అధ్యాపకులుగా విధులు కొనసాగిస్తున్న ఈమె 2009 నుండి 2018 వరకు పాల్వంచ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేశారు .ఈమె భర్త పవన్ నారాయణ గారి ప్రోత్సాహంతో వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూనే డాక్టరేట్ సాధించి అందరి అభినందనలు అందుకుంటున్నారు.

## సిపిఐ నూరేళ్ళ ఉత్సాహంతో ఉరకలేయాలి




- కమ్యూనిస్టు పార్టీ అజరామరం
- వాడవాడలా ఎర్ర జెండా ఎగరాలి
- పార్టీ పురోభివృద్ధికి సైనికుల్లా పని చేద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

నీలగిరి వార్త భద్రాచలం :

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు అయిన సందర్భంగా ఆ ఉత్సాహంతో నాయకులు కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు పార్టీ పురోభివృద్ధికి సైనికుల్లా ఉరకలేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. బుధవారం స్థానిక పార్టీ డివిజన్ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1925 వ సంవత్సరంలో పేదలు బడుగు బలహీన వర్గాలు కార్మికులు కర్షకుల కోసం సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. ఈ నూరేళ్లలో అనేక కష్టాలు నష్టాలు ఆటుపోట్లు ఎదురయ్యాయని., ఈ సుదీర్ఘ పోరాటంలో ఎన్నో త్యాగాలు ఉన్నాయని అన్నారు.. ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చినప్పటికీ ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సిపిఐ ఏ అని అన్నారు. సిపిఐ ని లేకుండా చేద్దామని అనేక శక్తులు వ్యక్తులు ప్రయత్నించినప్పటికీ వారే కనుమరుగయ్యారని, నేటికి కూడా ఎర్రజెండా రెపరెపలాడుతూనే ఉందని అన్నారు. శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందని. అదే పరిస్థితి భవిష్యత్తులో ఇక్కడ కూడా రానుందని చెప్పారు. అధికారం కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఐ పార్టీకి తిరుగులేదని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తో పాటు అనేక ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలి ఇప్పించేందుకు అనేక పోరాటాలు చేసి నిరుపేదల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ సిపిఐ అని. ప్రజల కోసం జైలను నిర్బంధాలను చవిచూసిందని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వాడవాడలా సిపిఐ జెండాలు రెపరెపలాడాలని, సిపిఐ పోరాటాన్ని త్యాగానికి ప్రజలకు వివరించాలని పాషా సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నారాటి ప్రసాద్, ఆచంటి ప్రసాద్, నూప పోతయ్య, పాల్వంచ రామారావు, నూపా తిరుపతి, భద్రాద్రి వెంకటేశ్వరరావు, ఎల్లారెడ్డి, ఎస్వీఎస్ నాయుడు, కృష్ణ, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్13:

ధాన్య కొనుగోళ్లలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండలం పాలేరు లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, ధాన్య కొనుగోలును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. కేంద్ర పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని? రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళు న్నారా? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? అడిగి తెలుసుకున్నారు. చెత్త, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు ధాన్యాన్ని 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

## తలసేమియా నుంచి కోలుకొని పిల్లలు గొప్ప స్థాయికి ఎదగాలి

### మన వంతుగా 10 మందికి సహాయం అందించాలి

### తలసేమియా చిన్నారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 13:

పిల్లలు బాగా చదువుకొంటూ, తలసేమియా వ్యాధి నుంచి కోలుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి, సమాజంలో పది మందికి సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ వైరా రోడ్డులోని రితన్య ఆసుపత్రిలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని, తలసేమియా పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ కుటుంబంలో వచ్చిన బాధ ఇతరులకు రావద్దని గొప్ప ఆలోచన, మంచి మనస్సుతో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసిన ఫౌండర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ప్రయాణంలో అనేక మందికి సహాయం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయాలంటే మీడియా సహకారం చాలా అవసరమని అన్నారు. నొప్పిని తట్టుకునే శక్తి ఉన్న వారికే భగవంతుడు ఆ నొప్పి అందిస్తారని, పిల్లలు బాగా చదువుకొని తలసేమియా నుంచి కోలుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, డా. డి. నారాయణ మూర్తిలను ఆదర్శంగా తీసుకుంటూ సమాజంలో పది మందికి సహాయపడే విధంగా పిల్లలు ఎదగాలని కలెక్టర్ అన్నారు. పిల్లలు పెద్ద కలలు కనాలని వైద్యులు, కలెక్టర్, శాస్త్రవేత్తలు వంటి గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లలు జంక్ ఫుడ్, చాక్లెట్లు వంటివి తినడం తగ్గించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ



ఉత్తర్వుల ప్రకారం సదరం క్యాంప్ నుంచి సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న కలెక్టరేట్ కు వచ్చి తెలియజేయాలని, పరిష్కారానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని , తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ 2009లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించామని, ప్రతి నెలా 220 మంది పిల్లలకు అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ విజయం సాధించడంలో మీడియా మంచి సహకారం అందించిందని అన్నారు. డా. నారాయణ మూర్తి మాట్లాడుతూ సంకల్ప స్వచ్ఛంద సంస్థకు కలెక్టర్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్న పిల్లలకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 5 ప్రకారం సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రావడం లేదని దీనిని పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్న ఫౌండర్ అనిత, పావనిలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. మాధవరావు, సభ్యులు రవి చందర్, పావని, తదితరులు పాల్గొన్నారు.

## కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం

ఖమ్మం బ్యూరో /పెనుబల్లి నీలగిరి వార్త

కలుపు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన జినుగు నాగయ్య బుధవారం మధ్యాహన్న సమయంలో ఇంటిలో ఎవరు లేని సమయంలో కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి పెనుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్టు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## తాళ్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ





నీలగిరి వార్త భద్రాచలం:

బూర్గంపాడు మండలం ఇరవెండి లో తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, నీలిమ దంపతుల సౌజన్యంతో బుధవారం 12 సైకిళ్ళు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమశ్రీ కి ఈ సైకిల్లను అందజేశారు. పాఠశాలలకు వచ్చే బాలికలకు ఇబ్బందులు లేకుండా సైకిల్లు అందించినట్లు ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, విజయ రేణుక, జగన్మోహన్, వనమా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం గోదావరి నది సమీపంలో గుర్తు తెలియని మగ శవం లభ్యం




భద్రాచలం నీలగిరి వార్త న్యూస్

భద్రాచలం గోదావరి నది సమీపంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉండి అతని వయస్సు సుమారుగా 50 నుండి 55 సంవత్సరాల మధ్యలో కలిగి ఉండి చామను చ్ఛాయా శరీర రంగు కలిగి ఉండి పసుపు రంగు నిలువు గీతలు చొక్కా, మరియు గడు ల లుంగీ తో ఉన్నాడు ఇతను వెంట ఒక లగేజీ బ్యాగ్ కూడా ఉంది, పైన పేర్కొన్న వ్యక్తి యొక్క తాలూకా కుటుంబసభ్యులు కానీ, బంధువులు కానీ స్నేహితులు కానీ గుర్తు పట్టిన యెడల భద్రాచలం పోలీస్ స్టేషన్ వారి క్రింది నెంబర్ :8712682106 ను సంప్రదించాలని భద్రాచలం పట్టణ ఎస్ ఐ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గణపతి ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళమిచ్చిన కొప్పుల



ఖమ్మం అర్బన్, నీలగిరి వార్త నవంబర్ 13:

రామన్నపేటలోని మారుతీ నగర్ లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ.50 వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ.50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని.. విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్, సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.